# వాక్సిన్ వికటించి 3 నెలల బాలుడు మృతి..?!

**-న్యాయం చేయాలని కోరుతున్న బాలుడి తల్లిదండ్రులు**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మృతి చెందిన మూడు నెలల బాలుడు



బాలుడి మృతదేహంవద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

వాక్సిన్ వికటించి 3 నెలల వయసుగల బాలుడు మృతి చెందిన ఘటన ఉరవకొండ పట్టణంలోని 9వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అంబేద్కర్ నగర్‌లో నివశించే హరిజన ఎర్రిస్వామి, సౌమ్య దంపతుల రెండవ సంతానమైన 3 నెలల బాలుడికి బుధవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలోగల సచివాలయం-3లో వివిధ వాక్సిన్‌లు, మందులు వేయించినట్లు సమాచారం. వాక్సిన్ వేయించుకొని తల్లిదండ్రులు బాలుడిని ఇంటికి తీసుకెళ్లగా గురువారం తెల్లవారుజామున బాలుడు ఉన్నఫలంగా తీవ్ర అస్వస్థతకు గురై ఊపిరాడకన మరిణించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. సచివాలయంలో వేసిన వాక్సిన్ వికటించిన కారణంగా బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**వాక్సిన్ వికటించడం ద్వారా మరణం జరుగలేదు :** ఈ విషయమై బుధవారం బాలుడికి వాక్సిన్ వేసిన సచివాలయం ఏఎన్ఎం అర్చనను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ వాక్సిన్ వికటించి బాలుడి మరణం జరుగలేదన్నారు. నిన్నటిరోజు సదరు బాలుడితోపాటు మరో 8 మంది పిల్లలకు వాక్సిన్, మందులు వేయడం జరిగిందని ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఒకవేళ వ్యాక్సిన్ వికటిస్తే బాలుడికి విపరీతమైన జ్వరం వస్తుందని ఈ బాలుడి విషయంలో అలాంటి కూడా జరుగలేదన్నారు. బాలుడికి పాలుతాపి తల్లి పక్కన పండబెట్టుకోవడంతో పాలు ఊపిరితిత్తుల్లోచేసి ఊపిరాడక మరణించి ఉంటాడని అన్నారు. విషయం తమ దృష్టికి రాగానే ఉదయాన్నే సీహెచ్‌సీ పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ వినీతలతో కలిసి బాలుడి ఇంటికి వెళ్లి మరణించిన బాలుడిని పరీక్షించినట్లు తెలిపారు.

# పుట్టపర్తికి ప్రత్యేక బస్సులు

ధర్మవరం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి పుట్టపర్తికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ వి.సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌కు 45 రోజుల పాటు రైలు రద్దుకావడంతో భక్తాదులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున ప్రయాణికులు భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ సెల్ నెంబర్ 9959225859కు గాని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌లు సెల్ నెబర్ 6300220650 లేదా 7382860947కు సంప్రదించాలని వారు తెలిపారు.

# సొంతగూటికి చేరిన మాజీ ఎంపిపి

ధర్మవరం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి

ధర్మవరం నియోజకవర్గంలో టిడిపి తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ సమక్షంలో మాజీ ఎంపిపి మద్దిలేటితో పాటు అధిక సంఖ్యలో కుటుంబాలు టిడిపిలో చేరాయి.అనంతరం మద్దిలేటితో పాటు వచ్చిన ఇతర కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారందరూ కూడా సునికుల్లా పార్టీ అభివృద్ధి కోరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.వైసిపి వారితో పాటు పార్టీకి ద్రోహం చేసే వారి పేర్లను తాను అనునిత్యం పరిశీలిస్తున్నానని తెలిపారు.నియోజకవర్గంలో కీలకంగా ఉన్న మాజీ ఎంపిపి వాల్మీకీ ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిలేటితో పాటు 175 కుటుంబాలు టిడిపి లోకి చేరినట్లు పరిటాల శ్రీరామ్ అనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మద్దిలేటి మాట్లాడుతూ టిడిపి తాము ఎప్పుడో చేరాల్సిందని కానీ కోంత మంది నేతల యెక్క దుష్ప్రచారం వల్ల తాను చేరలేక పోయానని,తిరిగి నాను సోంతగూటికి చేరుకోవడం నాకెంతో అనందాన్ని ఇచ్చిందని వారు తెలిపారు.వైసిపిని ఎదుర్కోని నిలబడే శక్తి కేవలం పరిటాల శ్రీరామ్‌కే ఉందీ తెలిపారు.టిడిపి చేరికలో బిజెపి నాయకులు అడ్డుకోవడం సరైనది కాదని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి తప్పక గెలుస్తుందని అప్పుడు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి అదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయ్ కుమార్,కమతం కాటమయ్య, నాయకులు పనికూమార్,చింతలపల్లి మహేష్ చౌదరి,పురుషోత్తం గౌడ్,కుంటిమద్ది రంగయ్య,జి.శ్రీనివాసులు,బోయ రవిచంద్ర,కాచర్ల కంచన్న,పోతుకుంట లక్ష్మన్న,మేకల రామాంజనేయులు,నాగుర్ హుస్సేన్,రాళ్లపల్లి షరీఫ్,చట్టా లక్ష్మీనారాయణ,బొట్టు క్రిష్ణ,భీమనేని ప్రసాద్ నాయుడు,చిగిచెర్ల రాఘవరెడ్డి,బిబి,స్వర్ణకుమారి,భాను,కేశగాళ్ల శ్రీనివాసులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసైండ్ పట్టాదారుల నుంచి వేలి ముద్రల సేకరణ

**- అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ కోసం..**

అగళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



వేలి ముద్రలు సేకరిస్తున్న తహశీల్దారు తదితరులు

మండలంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై వేలి ముద్రల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. పట్టాదారులు ఉన్నారా లేదా, పట్టాదారులు ఉంటే అతని నుంచి వేలిముద్రలను సేకరిస్తారు. పట్టాదారులు లేకుంటే అనువంశీకుల ద్వారా వేలి ముద్రలను సేకరిస్తారు. వేలి ముద్రల అనంతరం అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేస్తారు. ప్రభుత్వం అసైన్డ్ భూములను ఇచ్చి 20 ఏళ్ల దాటిన వారి భూములు అమ్మకానికి, కొనుగోలు చేయడానికి అవకాశం కల్పిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మాణం చేశారు. పట్టాదారులు ఉన్నారా లేదా.. ఉంటే వేలి ముద్రల సేకరణ, లేకుంటే వారి అనువంశికుల నుంచి సేకరిస్తారు. ఒల్డాఫ్ ఫ్రైజ్ కింద రెవెన్యూ శాఖ వారు ఇంటింటికీ వెళ్లి వాలెంటీర్ల సహకారంతో వీఆర్ఓల సహకారంతో ఆర్ఐలు, తహశీల్దారులు ఈ పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలో ఈ పని వేగవంతంగా జరుగుతున్నట్లు తహశీల్దారు జమానుల్లాఖాన్, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్నలు తెలిపారు. పి.బ్యాడిగెర పంచాయితీలో తహశీల్దారుతోపాటు రెవెన్యూ సిబ్బంది పర్యటించింది.

# మిచాంగ్ తుఫాను అప్రమత్తంపై ప్రభుత్వం వైఫల్యం

పెనుకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

మిచాంగ్ తుఫాను అప్రమత్తంపై ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సవిత అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విపత్తుల నిర్వహణ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మిచాంగ్ తుఫాను ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల కష్టాలను తెలుసుకోకుండా జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రావడం లేదని ఆమె విమర్శి:చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం పునరావాసంతోపాటు నిత్యవసర వస్తువులు సరఫరా చేయలేక చేతులెత్తేస్తారని ఆమె మండి పడ్డారు. తుఫానుపై జగన్‌మోహాన్‌రెడ్డి నామమాత్రంగా సమీక్ష చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవడంతోపాటు బాధితులకు అండగా నిలవాలని తడిచిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎస్ఎన్ గోవిందరెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ ఎంపిటిసి మైలారప్ప, త్రివేంద్రనాయుడు, మారుతి ప్రసాద్, బాబుల్‌రెడ్డి, కోనాపురం సుబ్బు, చౌడప్ప, బాబు, మంజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు సతీవియోగం

**-అనారోగ్యంతో హైదారాబాద్‌లోని ఆసుపత్రిలో మరణించిన వై.ఉమాదేవమ్మ-నేటి మధ్యాన్న 12 గంటలకు కొనసాగనున్న ఉమమ్మ అంత్యక్రియలు**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మృతి చెందిన వై.ఉమాదేవమ్మ (ఫైల్‌ఫోటో)

వైసీపీ సీనియర్ నేత ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మ (54) కన్నుమూసారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాన విడిచారు. దీంతో ఆమె పార్థీవదేహాన్ని రాత్రి ప్రత్యేక అంబులెన్స్‌లో ఎమ్మెల్సీ స్వగ్రామైన వజ్రకరూరు మండలం కొనకొండ్లకు తరలించారు. వై.ఉమాదేవమ్మ అంత్యక్రియలు శుక్రవారం 12 గంటలకు జరుగుతాయని సమాచారం. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, వై.ఉమాదేవమ్మ దంపతుల కొడుకైన వై.భీమరెడ్డి వైసీపీ యువనేతగా ప్రజలకు సుపరిచుతులు కాగా కుమార్తె కీర్తిరెడ్డి వివాహిత. వై.ఉమాదేవమ్మను ఉరవకొండ ప్రాంత ప్రజలు అభిమానంతో ఉమమ్మగా పిలుస్తారు. భర్త ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, తనయుడు, యువనేత వై.భీమరెడ్డితోపాటు నియోజకవర్గంలో అందరికీ సుపరిచుతులైన ఆమె పార్టీ కార్యకర్తలకు అభిమానులకు అన్ని విషయాల్లోనూ అండగా ఉంటూ వస్తున్నారు. శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ వస్తున్నారు. ఆమె హఠాన్మరణాన్ని ఎమ్మెల్సీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అందరినీ ఎంతో ఆప్యాయంగా పలుకరించే ఉమమ్మ ఇక లేరని తలచుకొంటూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. వై.ఉమాదేవమ్మ మరణం తమను తీవ్ర దిగ్భ్రాంతికు గురిచేసిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, బంజారా నేత సేవాఘడ్ ట్రస్టు ఉపాధ్యక్షులు ఎస్.కె.కేశవనాయక్ వేరు వేరు ప్రకటనల్లో సంతాపం తెలియజేశారు. ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

గుత్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని చెరువుకట్టపై వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం గురువారం పురస్కరించుకుని మాలదారణ భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కన్వీనర్ హుసేన్‌పీరాలు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# గుత్తిలో వరుస చోరీలు

గుత్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



చోరీ స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో వున్న దుకాణాల్లో చోరీలు జరిగి 20 రోజులు కాకముందే మరోదఫా చోరీలు జరిగాయి. గురువారం తెల్లవారుజామున అగంతకులు షాపుల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. మధు, సర్వేశ్వర్‌రెడ్డి, దాదు, బాష, నందగోపాల్, విష్ణువర్ధన్‌లకు చెందిన కిరాణ, ఫర్టిలైజర్, మెడికల్ షాపుల్లో చోరీలు జరిగాయి. అయితే ఎంత మేరకు నగదు పోయిందో తెలియరాలేదు. సంఘటనాస్థలాన్ని సిఐ వెంకటరామిరెడ్డి పరిశీలించి బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# చిన్నహోతూరులో ఘనంగా సుంకలమ్మదేవి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సుంకలమ్మ అమ్మవారిని దర్శించుకొంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చిన్నహోతూరు గ్రామంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక బహుళ దశమి గురువారం సుంకలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. బ్రహ్మముహూర్తంలో యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, అలంకారం, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశెనగ రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం ఇవ్వాలి

**-పంట పొలాల పరిశీలనలో సీపీఐ నాయకుల డిమాండ్**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



పప్పుశెనగ పంట పొలాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

రబీ పంట కాలంలో పప్పుశెనగ సాగుచేసి వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దెబ్బతిని నష్టపోతున్న రైతులకు ఎకరాకు 50వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ డిమాండ్ చేశారు. గురువారం వారు స్థానిక నాయకులతో కలిసి వజ్రకరూరు మండలంలోని కడమలకుంట గ్రామంలో రైతులు ఎర్రిస్వామి, రామాంజినేయులు, హనుమంతరాజు, నారాయణస్వామి, వన్నూరప్పలకు చెందిన ఎండుతున్న పప్పుశెనగ పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువల కింద సాగైన పప్పుశెగన పంట పరిస్థితి కొంత మెరుగ్గా ఉండగా వర్షాధారం కింద సాగైన పంట పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఎకరాకు ఒకటి రెండు బస్తాల దిగుబడి కూడా గగణమేనన్నారు. రైతులకు ఎకరాకు 30వేలకు పైగా పెట్టుబడి పెట్టారని రైతులకు ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కోరారు.

# సైనిక్ స్కూల్ అర్హత పరీక్షకై దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, డిసెంబర్ 07, ప్రభాతవార్త

2024-25 విద్యాసంవత్సరంకు గాను దేశ వ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల్లో చదువుతున్న 6,9వ తరగతులు చదువుతున్న అర్హులైన విద్యార్థులు 2024 జనవరి 21వ తేది జరగబోయే ఎన్‌టిఎ ఆల్‌ఇండియా సైనిక్ స్కూల్ అర్హత పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లావిద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశవ్యాప్తంగా సైనిక్ స్కూల్‌లో ఆరోతరగతి ప్రవేశానికి మార్చి 31,2024 సంవత్సరం నాటికి 10 నుండి 12 సంవత్సరాలు మధ్య ఉండాలని, అలాగే తొమ్మిదవ తరగతి సైనికల్ స్కూల్ ప్రవేశానికి మార్చి 31,2024 నాటికి 13 నుండి 15 సంవత్సరాలు మధ్యవయస్సు ఉండాలన్నారు. అడ్మిషన్ పొందు నాటికి గుర్తింపు పొందిన పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉండాలి జనరల్ విద్యార్థులకు పరీక్ష రుసుము 650 రూపాయలు ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రూ.500 రూపాయలు రుసుము చొప్పున ఆన్లైన్‌లో డిసెంబర్ 16, 2023లోగా రుసుము చెల్లించాలని డిఇఒ తెలిపారు.

# కలెక్టర్‌పై ఆరోపణలుచేస్తే సహించం

పుట్టపర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగాల సంఘాల నాయకులు మరియురెవెన్యూ సంఘాల పిలుపు సత్యసాయి జిల్లా కలెక్టర్‌పై లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. సిఎం పర్యటనలో ప్రోటోకాల్‌ని అనుసరించి పాస్‌లు మంజూరుచేస్తారని,నియమ నిబంధనలు తెలుసుకోకుండా దీనికి కారణం కలెక్టరేనంటూ ఒక బాధ్యత గల ఐఎఎస్ అధికారి ధూషించిన నేతలపై తగినచర్యలు తీసుకోవాలని సత్యసాయిజిల్లా అన్ని శాఖల ఉద్యోగుల సంఘాల నాయకులు,రెవెన్యూ అధికారులు తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ జిల్లా కార్యదర్శి మైనుద్దీన్, అధ్యక్షులు అన్వర్ హుస్సేన్, కలెక్టరేట్ వింగ్ ప్రెసిడెంట్ అనుపమ, ఆనంద్‌కుమార్, యశ్వంత్, కలెక్టరేట్ కార్యాల సిబ్బంది చక్రపాణి, ప్రసాద్, పవన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంపై అప్రమత్తంగా ఉండండి

పుట్టపర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌కుమార్

కల్తీ మారంపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాలసమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర సవిల్ సప్లై కన్జూమర్ అఫైర్స్ కమీషనర్ ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని జగరాజుపల్లిలోని మోడల్ కళాశాల నందు ప్రిన్సిపాల్ అమరరమేష అధ్యక్షతన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రతో కలసి కార్యక్రమం నిర్వహించారు. ఆహారం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, వాటి నాణ్యత, ఎక్స్పైరీ తేదీలను పరిశీలించాలన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతినిత్యం ఆహారం కల్తీలు ఏ విధంగా కనుగొనాలి, వాటి వల్ల కలిగే ప్రమాదాలు, నివారణ చర్యలను డెమో ద్వారా వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఫుట్ ఇన్‌స్పెక్టర్‌ల ద్వారా కల్తీలేకుండా ఆహార పదార్థాలు వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసి నాయకుడు మృతి

బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త



మారుతి మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన బుక్కపట్నంలో బిసి నాయకుడు మారుతి హఠన్మరణం చెందారు. దీంతో విషయం తెలుసుకున్న శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆయన పార్థవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. మారుతి మృతదేహానికి నివాళులర్పించిన వారిలో తెదేపా రాష్ట్ర ముస్లింమైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఐటిడిపి నాయకులు పవన్‌కళ్యాణ్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న ఉచిత వైద్యశిబిరం

**బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూనిపల్లి గ్రామంలో ఈ నెల 09వ తేదిన ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తాళ్ళపల్లిబైరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ వైద్యశిబిరంలో పుట్టపర్తి ప్రముఖ వైద్యుడు సురేష్ ఆధ్వర్యంలో గుండెజబ్బులు, బిపి,జీర్ణకోశము, పేగులు, కాలేయం తదితర సంబంధిత లక్షణాలు, గ్యాస్ట్రబుల్, గ్యాస్ట్రిక్, అల్సర్, మొలలు, శరీరంలో ఏ భాగంలోనైనా కణతి,హెర్నియా, వరిబీజము తదితరసమస్యలకు సంబంధించిన లక్షణాలు కలగిన వారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గుండెకు సంబంధించి ఇసిజి, 2డిఎకో పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు చేయడం జరుగుతుందన్నారు. కావున మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 10 ఏండ్ల నాటి త్రాగునీటి ఎద్దడిని పరిష్కరించిన ఎంపిపి ఈరన్న

అమరాపురం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



త్రాగునీటి బోరు పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బసవనపల్లి పంచియతీ హనుమంతన పల్లి గ్రామంలో గత 10 ఏడ్ల నాటి త్రాగునీటి సమస్యను ఎంపిపి కెంకెర ఈరన్న గురువారం పరిష్కరించారు.మండల ప్రజా పరిషత్‌లోని ఎంపిఇప నిధుల ద్వారా బోరు వేయించి శాశ్వత పరిష్కరాం చూపారు.ఈ సందర్భంగా హనుమంతనపల్లి గ్రామ ప్రజలు మరియు స్థానికి ప్రజా ప్రతి నిధులు ఎంపిపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.త్రాగునీటి ఎద్దడి నివారణకు మండల పరిషత్ నిధుల ద్వారా తక్షణం స్పందించి అలదపల్లి, కనకనపల్లి,శివరం,కెంకెర తదితర అనేక గ్రామాల్లో తక్షణ త్రాగునీటి ఏర్పాటుకు బోర్వేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా స్థానిక అధికారుల సహకారంతో కృషి చేస్తున్న ఎంపిపికి ప్రజలు స్థానిక ప్రజా ప్రతి నిదులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈరన్న,జెప్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,వైస్ ఎంపిపి కృషణమూర్తి,ఎంపిటిసిలు నరసింహ మూర్తి,జయరామ్,స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ,నరసింహ మూర్తి,నాయకులు క్రిష్ణరెడ్డి,చిక్కన్న,దివాకర్,నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

# 10న జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయండి

**- కుంచిటిగ ఒక్కలిగ సేవా సమితి నాయకులు**

అమరాపురం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఘశాల ఆవరణం నందు ఈ నెల 10వ తేదిన నిర్వహించే నాడ ప్రభు కెంపేగౌడ మరియు బనేమయ్య జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కుంచిటిగ ఒక్కలిగ సేవా సమితి నాయకులు విశ్వేశ్వర,నాగోనిపల్లి మంజునాథ్,రంజిత్,రఘు, తిప్పేస్వామి, పాండురంగప్ప,కెంచప్ప,వీరలింగ,తారక్,మంజు,లోకేష్,రంగనాథ్‌లు కోరారు.ఈ సందర్భంగా కరపత్రాలను,గోడపత్రికలు విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు అమరాపురం,బంగారుపాళ్యం,వీరాపురం, పులికుంట,హాలుకూరు,చిట్టినడుకు,ఆలదపల్లి,కనకనపల్లి,బసవనపల్లి,హనువంతనపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తేదిన కెంపేగౌడ్,బనుమయ్యల భావ చిత్రాలను పూజా కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన వీదుల గండా బారీ ఊరుగింపు,బైక్ ర్యాలీ వివిధ నృత్య ప్రధర్శనలు నిర్వహించబడునని అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.కావున కుంచిటిక ఒక్కలిగ సోదర,సోదరీమణులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం నందు నాయకులు రమేష్,మల్లికార్జున,గిరీష్, శివకుమార్, ఒక్కలిగ స్రీశక్తి నాయకురాలు లక్ష్మిదేవి,కవిత,దీప,మీనాక్షి పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ముఖ్య మంత్రిగా ఎనుమల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం

**- సంబరాలు జరుపుకున్న గోరంట్ల నాయకులు**

గోరంట్ల,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ముఖ్య మంత్రిగి ఎనుమల రేవంత్ రెడ్డి గురు వారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెను కొండ నియోజకవర్గం గోరంట్ల కాంగ్రెసన పార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని దేశ ప్రజలు రాహుల్ గాందీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలుగు ప్రజలు కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చారని ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో అధికారంలోకి తీసుకురావడం ఖాయమని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఎంటారని,ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్రంలో ఉన్న ప్రజలకు 500 గ్యాస్ సిలెండర్లు,ఉచిత బస్సు ప్రయాణం చేయూత,రైతు రుణమాఫి జరగాలన్న అనేక ప్రాజెక్టులు అమలులోకి రావాలన్న కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తేనే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నరసింహులు,జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి,మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శి రాగిమేకలపల్లి నరసింహులు,ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టైలర్ బాబు,మైనార్టీ కన్వీనర్ దస్తగిరి,కమ్మవారిపల్లి కళ్యాణ్,గంగంపల్లి సుబ్బిరెడ్డి,జేకే కుష్వంత్,బిసి సెల్ మండల అధ్యక్షులు బుదిలివాండ్ల వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైక్రో ఫైలేరియా వ్యాదిగ్రస్థులను గుర్తించడానికి రక్త నమూనాల సేకరణ

**-6 బృందాలుగా విడిపోయి 305 మంది రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు**

ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రక్తనమూనాలు సేకరిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మైక్రో ఫైలేరియా వ్యాధి గ్రస్థులను గుర్తించడానికి గాను గురువారం రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ శ్రీరాములు, కార్యదర్శి కె.ఎం.బాషా పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది పర్యటించి 10 సంవత్సరాల వయసు పైబడిన వారి నుండి రక్తనమూనాలు సేకరించారు. వైద్య సిబ్బంది 6 బృందాలుగా విడిపోయి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి క్యూలెక్స్ దోమ కాటువల్ల వ్యాపించే వ్యాధులను అరికట్టడంలో భాగంగా 305 మంది నుండి రక్తనమూనాలు సేకరించి జిల్లా కేంద్రంలోని మలేరియా ల్యాబ్‌కు పంపారు. అదేక్రమంలో మైక్రో ఫైలేరియా వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ చర్యలను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, పీహెచ్‌పీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శేఖర్, ఆరోగ్య కార్యకర్తలు రాఘవేంద్ర, వెంకటేశులు, చాముండేశ్వరి, కోమలాదేవి, అనుష, పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీ భవాని తదితరులు పాల్గొన్నారు.

